www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 07 | ఫిబ్రవరి | 2026 పేజీలు : 8

## విధులను పకడ్బందీగా నిర్వహించాలి



-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
-నగరంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
-ఖమ్మం కార్పొరేషన్ పనితీరుపై కలెక్టర్ సమీక్ష

2లో

# అహంకారులను ఓడించండి

- కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి
-సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
- కూనంనేని రోడ్‌షోలు, ప్రచారాలకు అపూర్వ స్పందన









**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎటు చూసినా దారులన్నీ ఎరుపు, పసుపు వర్ణాల శోభితమవుతున్నాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20,57,49,10,58,59,60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని, బడుగు, బలహీన వర్గాల గొంతుకగా సిపిఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌళిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీ వరకు ప్రతీ అంశంపై మిగతా 2లో..

### 15వ వార్డులో మాత్రమే

## సిపిఐ పోటీ చేస్తుంది..



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఖమ్మం జిల్లాలో ఒక రాజకీయ కేంద్రం ఇక్కడ చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నా. శుక్రవారం వైరా మున్సిపాలిటీలో మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట నాయకులు పోతినేని సుదర్శన్‌తో కలిసి 6వ వార్డు సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థిని మాదినేని రజిని, మిగతా 2లో..

-మిగతా వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించండి
-బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ కూటమి ఏర్పాటు
-సరికొత్త నాందికి పునాది
-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

## పత్తి ధరలు పతనం..!



**ప్రజాపక్షం/కరకగూడెం:** పత్తి ధరలు పతనం కావడంతో అన్నదాతలు ఇంట్లోనే పంట దిగుబడు లను నిల్వ చేసుకుంటున్నారు. ప్రారంభంలో కొంత ఫర్వాలేదనిపించినా.. క్రమ క్రమంగా తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. గత నాలుగైదు రోజుల క్రితం వరకు క్వింటాలు పత్తి ధర రూ.7,000/లకు చేరింది. ప్రస్తుతం పత్తి ధర రూ 7500/లు పలుకు తుంది. దీంతో పత్తిని అమ్మేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రారంభంలో రూ.7,000/లు పలికిన ధన, రూ.7500/కి పైగా పడిపోయింది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మండలంలోని పత్తి పంట సాగు ప్రధానం కనిపిస్తుంది. మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 80 వేల 8 వందల ఎకరాలకుపై కాగా మిగతా 2లో..

-రైతుల ఇంటి ఆవరణలోనే పత్తి నిల్వ
-ప్రారంభంలో పర్వాలేదనిపించినా.. క్రమ క్రమంగా తగ్గుముఖం
-అంతంత మాత్రంగానే దిగుబడులు
-క్వింటాలుకు రూ.7 వేలు చెల్లించాలని పత్తి రైతుల డిమాండ్

# అహంకారులను ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పోరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యం అన్నారు. గడిచిన రెండేళ్లలో ఎంఎల్ఏగా నియోజకవర్గాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోబాలకు లొంగకుండా నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని, సామాన్యుల ముంగిట సంక్షేమ ఫలాలు చేరడం, కార్పోరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాశి వెంకన్న, భూక్యా ధస్రు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్కే ఫాహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహ్మద్, బోయిన విజయ్ కుమార్, మహ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్,



ఇమ్రాన్ మహ్మద్, నాయకులు యూసఫ్, తమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కొమారి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది..

(మొదటిపేజీ తరువాయి)

5వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూపరాణిని, 12వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యి మాదినేని సునీతను గెలిపించాలని బాగం హేమంతరావు అన్నారు. ఈ సందర్భంగా వైరా గాందిచౌక్‌లో జరిగిన కూడలి సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం ఒక రాజకీయ ఒరవడికి నాంది పలికాయి. వైరా మున్సిపాలిటీలో 15వ వార్డులో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది. మిగతా 19 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సిపిఎం పార్టీ సుత్తికొడవలి గుర్తుకు, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హేమంతరావు తెలిపారు. మున్సిపాలిటీలోని సిపిఐ శ్రేణులు అందరూ 15వ వార్డులో కంకికొడవలి గుర్తుకి మిగతా అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ కారు గుర్తుకి, సిపిఎం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తకి ఓటు వేయాలని కోరారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురాబోతుంది. వైరా ప్రాంతం అంటే స్వర్గీయ అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు లాంటి మహానుభావులు గుర్తొస్తారు. అలాంటి మహానుభావులు ఆశయాలను మనం బ్రతికించుకోవాలి అంటే వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణిని ఎన్నుకునేందుకు ప్రతిఒక్కరూ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలన్నిరు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అందరూ సమన్వయంతో ముందుకు పోయి కూటమని విజయబాటలో నడిపించాలని బాగం హేమంతరావు కోరారు.

# పత్తి ధరలు పతనం..!

(మొదటిపేజీ తరువాయి)

ఈ సారి ఎకరాలలో పత్తి పంట సాగైంది. దీంతో పెద్ద ఎత్తున క్వింటాళ్ళ పత్తి దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ ఇప్పటి వరకు పత్తిని తక్కువగా క్వింటాళ్ళ వరకు మాత్రమే పత్తిని కొనుగోలు చేశారు. ఇదే గతేడు రైతులు పెద్ద ఎత్తున నిల్వ ఉంచారు. ఇలాంటి పరిస్థితులతో పరిశ్రమలను నడపలేమంటున్నారు వ్యాపారులు

**తారుమారైన అంచనాలు...**

ఈసారి పత్తి పంట కొనుగోళ్ళను అధికారులు ముందుగానే ప్రారంభించినప్పటికీ ఆశించిన స్థాయిలో మార్కెట్‌కు రావడం లేదు. దీంతో అంచనాలు తారుమారవుతున్నాయి. గడిచిన మూడు నెలల్లో అతి తక్కువ పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం అతి తక్కువ కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా మరో రెండు నెలల్లో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసిపోయే అవకాశం ఉంది. మార్చి నెల చివరి వరకు మండలంలోని పత్తి కొనుగోళ్ళు పూర్తి కానున్నాయి. అంటే రాబోయే రోజుల్లో 4 లక్షల క్వింటాళ్ళకు పైగా పత్తిని కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్య మయ్యే పని కాదని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. పొరుగున్న ఉన్న మహారాష్ట్రకు పంటను తర లించి అమ్ముకోవాలన్నా.. అక్కడకు కూడా ఆశించిన స్థాయిలో ధర రావడం లేదంటున్నారు. కేవలం క్వింటాలుకు రూ. రెండు, మూడు వందల వరకే తేడా కనిపిస్తుంది. దీంతో రవాణా ఛార్జీలకే సరిపో తుందని రైతులు అంటున్నారు. ధరలు పడిపోవడంతో పంటను అమ్ముకోలేక ఇళ్ళలో నిల్వ చేసుకో లేక ఆరుబయటనే నిల్వ చేసుకుంటూ ధర కోసం ఎదురు చూస్తున్నారు. ఏదైనా జరగకూడని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమౌతున్నాయి.

**ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు...**

నామమాత్రంగానే మద్దతు ధరలు ప్రకటించి ప్రభు త్వాలు చేతులు దులుపుకుంటున్నాయని. పత్తి పంటకు మరింతగా ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వాణిజ్య పంటగా పిలిచే పత్తి పంట ఆదాయంతోనే మండల రైతుల పెళ్ళిలు, అప్పులు తీర్చడం, ఇతర అవసరాలు, ధర కలిసి వస్తే స్థిరా స్థుల కొనుగోలు లాంటి పనులకు శ్రీకారం చుడతారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏమీ చేయలే మన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఈసారి జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రారంభంలోనే పత్తి పంట తీవ్రంగా దెబ్బతిని నష్టపో యాయని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు ఆశించిన ధర లేక పోవడంతో ఏ మాత్రం కలిసి రావడం లేదంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పిచి కారి మందుల ధరలు కూడా అమాంతంగా పెరిగిపోవడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయాయని చెబు తున్నారు. గతంలో పత్తి పంట వద్దని ప్రచారం చేసిన ప్రభుత్వమే గత రెండు, మూడేళ్ళుగా పత్తిని ప్రోత్సహిస్తూ వస్తుంది. దీంతో రైతులు కూడా పత్తి సాగు వైపే మొగ్గు చూపారు. కానీ ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. పొరుగున ఉన్న ఇటీవల పత్తి రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అదే విధంగా త్వరలోనే మండల రైతులు కూడా జాతీయ రహదారిని ముట్టడించి నిరసన తెలిపేందుకు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయమై కల్పించుకుని గతేడు మాదిరిగానే కనీసం క్వింటాలుకు రూ. 10 వేల వరకైనా ధర దక్కేలా చర్యలు తీసుకో వాలని పత్తి రైతులు కోరుతున్నారు.

# బాలిక ఆత్మహత్య

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కడుపునొప్పి తాళలేక బాలిక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. కడుపునొప్పి తాళలేక తీవ్ర మనస్తాపానికి గురై గురువారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

# విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నగర పాలక సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పనితీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని మరోసారి ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. చెత్త వాహనాల మూమెంట్‌ను రెగ్యులర్‌గా పర్యవేక్షించాలన్నారు. వాహనాలకు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్ఆర్ఎస్ విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా నగరంలో కనీసం వెయ్యి ఓపెన్ ప్లాట్లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలను తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగ్‌లు, పోస్టర్లు అనుమతులు లేకుండా పెట్టడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ ప్రదేశాల్లో అనుమతులు లేకుండా పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు, కేసులు నమోదు చేయాలన్నారు. నూతనంగా కొనుగోలు చేస్తున్న నాలుగు వాహనాలు త్వరగా వచ్చేలా చూడాలన్నారు. ప్రధాన రోడ్లలో



డస్ట్ ఇబ్బంది లేకుండా పేవ్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరైన సిసి రోడ్లు, డ్రైన్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలన్నారు. నాణ్యతతో నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పనుల పర్యవేక్షణకు డాష్‌బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎఫ్ఎస్‌టిపి మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని పనుల పురోగతిపై ప్రతి వారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారం నాటికి ఫుట్‌పాత్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సర పన్ను వసూలు 32 శాతం మాత్రమే ఉందన్నారు. నోటీసులు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుని సీజ్ చేయాలన్నారు. పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా నీటిని అందించాలని పార్కులలో పచ్చదనం పెంపొందించాలన్నారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. నగరంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, సహాయ మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్రం వారి గూడెం పాలకవర్గం సమావేశం

**ప్రజాపక్షం/అశ్వాపురం:**



అశ్వాపురం మండలంలోని తుర్రం వారి గూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ కుంజ జాను పంచాయితీ పాలకవర్గంతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వీధిలైట్లు ఏర్పాటు, మురికి కాలువల శుభ్రత, త్రాగునీటి సమస్య అదే విధంగా రైతుల పొలాలకు వెళ్లే దారి గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ కుంజా జాను తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ హర్ష నాయక్, పంచాయితీ కార్యదర్శి రాణా ప్రతాప్, వార్డు సభ్యులు కాళిదాస్, రాంబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీలను సందర్శించిన డీఎల్‌పివో

**ప్రజాపక్షం/అశ్వాపురం:**




చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయితీని శుక్రవారం డిఎల్‌పిఓ రమణరావు , ఇన్‌చార్జ్ ఎంపీడీవో ముత్యాలరావు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయితీలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు గ్రామ పంచాయితీ భవనం తొందరగా పూర్తి చేసి పాలకవర్గానికి అప్పజెప్పవలసిందిగా కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే 1992లో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు వచ్చిందని సర్పంచ్, ఉప సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈతో ఫోన్లో మాట్లాడి దానిని వెంటనే కొత్తది పునర్నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఈ వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని గ్రామ పంచాయితీని అభివృద్ధి పథకంలో నడిపించాలని సూచించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను గుర్తించేటప్పుడు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు తెలియజేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొరస అలివేలు, ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, కార్యదర్శి సవలం శాంతి, ఫీల్డ్ అసిస్టెంట్ కురసం శ్రీను, సంద్రల బోరు కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాల కొరతపై ఏఈకి వినతి

**ప్రజాపక్షం/అశ్వాపురం:**



అశ్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలో అనేక ప్రాంతా ల్లో ఇప్పటికీ సరైన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలం, ఎండాకాలంలో గాలులు వీచిన సమయంలో విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలుగా, కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైన్లను సక్రమంగా విస్తరించాలని కోరారు. అశ్వాపురం గ్రామ పంచాయితీ పరిధిలో సుమారు 50 విద్యుత్ స్తంభాలు అత్యవసరంగా అవసరమున్నాయని మెమోరాండంలో పేర్కొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా ప్రభుత్వం ఈ విద్యుత్ స్తంభాలను ఫ్రీగా గ్రామ పంచాయితీకి మంజూరు చేయాలని సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయితీ సెక్రటరీ కోరారు. ఈసమస్యపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# సింథటిక్ ట్రాక్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**-క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-ట్రాక్ నిర్మాణ పనులు తనిఖీ చేసిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జిల్లాను క్రీడా రంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ వివిధ రకాల క్రీడా వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలన్నారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రూ. 8.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి కలెక్టర్ స్టేడియంలో రూ. 50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన టెన్నీస్ హాల్‌ను సందర్శించి క్రీడా సౌకర్యాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తిరుగుతూ సింథటిక్ ట్రాక్ పనుల నాణ్యతను పరిశీలించారు. ఐఎస్‌వో నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనాన్ని పెంచేందుకు పోగాడ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునీక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి జిల్లాను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తయితే క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయన్నారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖాధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మున్సిపల్ ఉద్యానవన శాఖాధికారి రాధిక, కోచ్, క్రీడాకారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం అభ్యర్థుల విజయంతోనే మధిర అభివృద్ధి



**ప్రజాపక్షం/మధిర :** బిఆర్ఎస్ పార్టీ మిత్రపక్షం సిపిఐ, సిపిఎం ప్రజా ప్రతినిధులతోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత వేల్పుల శివ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు సిపిఐ, సిపిఎం బలపర్చిన బిఆర్ఎస్ అభ్యర్థి తన సతీమణి రామాల కవిత గెలుపును కాంక్షిస్తూ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వేల్పుల శివ మాట్లాడుతూ విద్యావంతురాలైన రామాల కవితని వార్డు ప్రజలు ఆదరించి గెలపించాలని కోరారు. కవితను గెలిపిస్తే 20వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించటంలో ముందుంటామన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కూటమికి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని, మధిర అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కెవిఎల్ మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటేశ్వర్లు (61) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతిచెందారు. సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో సుమారు 25 ఏళ్లగా వివిధ హోదాల్లో వైద్య సేవలు అందిస్తూ ప్రస్తుతం ఆస్పత్రి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న కె వెంకటేశ్వర్లు (61) శుక్రవారం ఉదయం ఇంటి వద్ద తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రి డయాలసిస్ విభాగంలో వైద్యులు సిపిఆర్ సేవలు అందిస్తుండగా మృతి చెందినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కె.వెంకటేశ్వర్లు 2016 నుంచి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ దయాలసిస్ కొనసాగిస్తున్నారు. వెంకటేశ్వర్లు మృతి విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి పట్టణంలోని వారి నివాసానికి చేరుకొని వెంకటేశ్వర్లు మృతదేహం పై పూలమాల వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, ఉద్యోగులు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగిన సంయుక్త సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్‌టియు, బిఆర్‌టియు నాయకులు పాల్గొని సమ్మెపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 12న సమ్మెలో భాగంగా ఉదయం 10గంటలకు పెవిలియన్ మైదానంలో కార్మిక సంఘాల సంయుక్త సభ జరగనుందన్నారు. ఈ సభకు ఆయా సంఘాల, రాజకీయ పక్ష నాయకులతో పాటు రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. సభ అనంతరం పెవిలియన్ మైదానం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని కార్మికులంతా ఈ సభ, ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల రైతులతో పాటు కార్మికుల హక్కులను హరించడంతో పాటు సంక్షేమాన్ని కూడా విస్మరించే అవకాశం ఉందన్నారు. ఆ చట్టాలను, కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేపట్టాలన్నారు. అందులో భాగంగానే సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఐఎన్‌టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్‌నాయుడు, ఏఐటియుసి కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్, జిల్లా నాయకులు ఉపేందర్, ప్రసన్న, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుబాని, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎండి వై. పాషా, నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**-ఈనెల తొమ్మిది నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026 28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నదున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారికి సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్‌లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి తొమ్మిది నుంచి సమర్పించాలని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి నెలవారి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలు పని చేస్తున్నాయి లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది లేనిది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీ విధుల గురించి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్‌సి చేపట్టుటకు కావాల్సిన భవన నిర్మాణం గురించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎంఎ రాజు, ఆర్అండ్‌బి డిఈ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్అండ్‌బి ఏఈ లలిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/మధిర :** మధిర మండలం సిరిపురం గ్రామంలో సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో రెబ్బవరం గ్రామానికి చెందిన సిలువేరు రామకృష్ణ సహకారంతో సుమారు రూ.20వేలు విలువైన నిత్యావసరుకులను పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భం గా తల్లాడ మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు సేవా దృక్పథంతో ఈ సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయటం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతి దాస్, ప్రతినిధులు శోభన్‌బాబు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికై కాంగ్రెస్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/మధిర టౌన్ :** మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకటరెడ్డి, అనిల్ నెహ్రూ, అంజన్‌బాబు అన్నారు. శుక్రవారం మధిరలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ప్రైవేట్ విద్యాసంస్థలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క నాయకత్వంలో మధిర పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. మధిర మున్సిపాల్టీ ప్రజలు ఆలోచించి కాంగ్రెస్, టిడిపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన పువ్వాడ నగర్ సర్పంచ్




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని పువ్వాడ నగర్ సర్పంచ్ షేక్ సిద్ధిఖ్ ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కార్పోరేషన్ కార్యాలయంలో మేయర్ నీరజను సర్పంచ్ షేక్ సిద్ధిక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ నగర్ గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేని విషయం జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు తుమ్మల యుగంధర్‌కు తెలపగా ఖమ్మం కార్పోరేషన్ నుండి రెడీమెడ్ టాయిలెట్స్‌ను కేటాయిస్తామని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్ల ఏర్పాటుకు సంబంధించి మేయర్‌ను కలిసి సర్పంచ్ వినతి పత్రం సమర్పించారు. విద్యార్థుల కోసం వెంటనే టాయిలెట్లు ఏర్పాటు చేయాలని మేయర్‌ను కోరారు. స్పందించిన మేయర్ త్వరలో టాయిలెట్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సుధాకర్, సాధిక్‌పాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్న ప్రసాద వితరణ చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వాసిరెడ్డి కుసుమ జ్ఞాపకార్థం వాసిరెడ్డి అభ్యుదయ సేవా సమితి తరుపున సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, సుబ్బారావు, రామ సీత, శ్రీదేవి, చక్రధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురంలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో నవశకం, కేఎన్ ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరి కోటేశ్వరరావు, సర్పంచ్ నిర్మలకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం దేవాలయ ప్రాంగణంలోని చారుగుండ్ల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ చట్టు పార్వతీ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. విజయవాడ పట్టణానికి చెందిన రావెళ్ల కంటి హాస్పటల్, వంశీ హార్ట్ హాస్పటల్ సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత కళ్ళజోళ్లను అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి విజయవాడ రిఫర్ చేశారు. అదేవిధంగా హార్ట్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని విజయవాడకు రిఫర్ చేసి మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నవశకం ఫౌండర్ మేకల రమేష్, నన్నపనేని రామారావు, ఎల్వీ నారాయణరెడ్డి, లాజర్, బుజ్జిబాబు, ముప్వా వెల్సన్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యూరియా కోసం ఇంకా ఎంత కాలం ఇబ్బందులు పడాలని, మా గ్రామం....మా సొసైటీ వద్ద యూరియా ను ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు తీసుకెళ్లటం ఎంత వరకు సబబు అని, మా సొసైటీ యూరియా మాకే ఇవ్వాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ సొసైటీ వద్ద శుక్రవారం యూరియా పంపిణీ కి చర్యలు చేపట్టారు. మొత్తం 440 యూరియా సొసైటీ లో నిల్వ ఉంది. వీటిని యాప్ లో నమోదు చేసుకున్న వివిధ ప్రాంతాలకు చెందిన వారికి యూరియా ఇస్తుండటంతో స్థానిక రైతులుఆగ్రహం వ్యక్తం చేశారు. మా సొసైటీ రైతులు మాకే ఇవ్వాలని పంపిణీ కార్యక్రమం ను అడ్డుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఆందోళన తో చేసేది లేక.. సొసైటీ సీఈవో జగదీష్ యూరియా పంపిణీ కార్యక్రమం ను నిలిపివేశారు. సొసైటీ వద్ద కు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. ఆందోళన తీవ్ర స్థాయి కి చేరుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకున్నారు. సొసైటీ అధికారులు యూరియా పంపిణీ ని నిలిపివేయటంతో రైతులతో చర్చించి ఆందోళన విరమించేలా చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియా ను ఎలా బుక్ చేసుకోవాలని సూచించారు. మా సొసైటీ యూరియా ను జిల్లాలో ఇతర ప్రాంతాల కు చెందిన రైతులకు ఇవ్వటం ను తీవ్రంగా ఖండించారు. నిబంధనలు ఎలా ఉంచుతారో మాకు తెలియదు. మా యూరియా ను మాకే ఇవ్వాలని, అధికారుల వద్ద తాడో పేడో తెల్చుకుంటామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి వరకు యూరియా పంపిణీ చేయవద్దని రైతులు డిమాండ్ చేశారు. ఇక పైనంపల్లి సొసైటీ వద్ద యాప్ నమోదు లో సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఆందోళన చేశారు.

# మున్సిపల్ బరిలో నిరంతర శ్రామికుడు

- సర్వీస్‌కి కొలమానం గెలుపే బహుమానంగా దూసుకుపోతున్న దండి రంగారావు
- అన్నా ఓటుతో మీ సేవ రుణాన్ని తీర్చుకుంటామంటున్న ఓటర్లు
- ఆశీస్సులు, ఆదరభిమానాలతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం
- కరోనాలో అందించిన సేవలను గుర్తు చేసుకుంటున్న ప్రజలు






**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రాజకీయాలు నేడు డబ్బు మయంగా మారిపోయాయి...లేదు లేదు నేతలు అలా మార్చేశారు. మరి ఇలాంటి తరుణంలో సేవభావాన్ని ప్రజలు ఆశీర్వదిస్తారా..? అంటే ఖచ్చితంగా ఆశీర్వదిస్తామంటున్నారు. సిపిఐ పార్టీగా చేసిన సేవలు, నిత్యశ్రామికుడిగా ప్రజలతలలో నాలుకగా పనిచేసిన అభ్యర్థికే పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారు. మీ సర్వీస్‌కు కొలమానం మా ఓటే బహుమానం అంటూ ఆశీస్సులు ఇస్తున్నారు. కరోనాలాంటి ఆపత్కాల సమయంలో అందించిన సేవను కొనయాడుతున్నారు. ఇలా ప్రజల ఆదర, అభిమానాలతో 28వ డివిజన్ సిపిఐ అభ్యర్థి దండి రంగారావు ప్రచారం విశేష ఆదరణతో సాగుతోంది.

### నిరంతరం ప్రజక్షేత్రంలోనే...

అన్న దండి సురేష్ మొదలు, ప్రజల తలలో నాలుకలా నానిన అమరజీవి దండి భాస్కర్, ఇప్పుడు దండి రంగారావు నిరంతరం ప్రజలలోనే ఉన్నారు. ఏ ఇంటిని అడిగిన సిపిఐ పార్టీ ద్వారా మీ అన్నలు తమకు ఏదో ఒక విధంగా సహాయపడ్డారంటూ ప్రచారంలో ప్రజలు పేర్కొంటున్నారు. అన్నా సమస్య అంటూ ఎవరు చెప్పినా తక్షణమే స్పందించి, పరిష్కారం దిశగా కృషి చేయడాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రధానంగా కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో చేసిన సేవలను కొనయాడుతున్నారు. స్తంభించిపోయిన జనజీవనంలో ఏర్పడిన నిత్యవసర పరిస్థితులను, ఈ క్రమంలో ఇంటింటికి తిరిగి కూరగాయాలు పంచిన తీరుపై ఈ సందర్భంగా ప్రశంసిస్తున్నారు. బడి నుంచి మొదలు సిసిరోడ్డు, డ్రైన్, పిల్లల సర్టిఫికెట్లు ఇలా ప్రతి ఒక్కరికి ఏదో రూపేనా సహాయకునిగా ఉండటాన్ని నెమరవేసుకుంటున్నారు. సమస్య ఏదైన రంగన్న పరిష్కరిస్తాడు, పిలవగానే పలుకుతాడనే పేరును తెచ్చుకోవడం విశేషం.

### ప్రచారంలో విశేష ఆదరణ...

సిపిఐ 28వ డివిజన్ అభ్యర్థిగా దండి రంగారావు పేరు ప్రకటనతో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అన్న దండి భాస్కర్ మరణనంతరం ఆ స్థాయిలో ప్రజలతో ఉన్న సాన్నిహిత్యం బలంగా మారింది. వరంగల్‌క్రాస్‌రోడ్డు, ఆయా పరిధిలోని ప్రతి ఇంటిలో ఒకరిని ఇంటిపేరుతో పిలిచే బంధాన్ని పెనవేసుకున్నారు. ఏ వ్యక్తి చనిపోయిన, ఆసుపత్రిలో వైద్య సదుపాయాలకి రంగన్నను సంప్రదించాలనే పరిస్తితి ఉంది. ఇవన్నీ కలగలపి ఎన్నికలలో ప్రజల నుంచి విశేష స్పందన అందుతుంది. ఓటర్లు అన్నా మీ సేవకు మీరు ఓటు అడగాల్సిన పనిలేదని వేసి గెలిపించుకుంటాం అంటున్నారు. అలాగే 28వ డివిజన్ ప్రజలే కాక 29,30 డివిజన్ల ప్రజలు రంగన్న సేవకు తమకు ఓటేసే అకాశం లేదే అంటూ వ్యాఖ్యనిస్తున్న తీరు పనితీరుకు అద్దం పట్టింది.

# ఆర్‌ఎంపీలు నిబంధనలకు లోబడి వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల పరిధిలోని గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపీ, పీఎంపీ) పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని భద్రాచలం అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సబ్ సెంటర్ లోని గుండెపుడి గ్రామంలో డ్రై డే యాక్టివిటీస్ ను భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు పాల్గొనడం జరిగింది. అదే విధంగా మండలంలో ఉన్నటువంటి (ఆర్ ఎంపీ)(పీఎంపీ) మీటింగ్ కండెక్ట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా డడాక్టర్ సైదులు మాట్లాడుతూ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి వివరించడం జరిగింది. ఆర్ఎంపీ లు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని సూచించడం జరిగింది. అదే విధంగా హై డోస్ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్ ఇవ్వకూడదు అని సూచించడం జరిగింది. అదేవిధంగా ఫ్లూయిడ్స్ పెట్టడం గాని క్లినిక్ ని నిర్వహించడం కానీ చేయకుండా ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని సూచించడం జరిగింది. పేరుకు ముందు డాక్టరు పదం వాడకూడదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం ఎడిషనల్ డాక్టర్ సైదులు మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ, హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, అశోకు, ఏఎన్ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటా పోటీ ప్రచారం





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సత్తుపల్లి పట్టణం మొత్తం రాజకీయ సందడితో మార్మోగుతోంది. 23 వార్డులలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ఆయా పార్టీల నాయకులు గల్లీ గల్లీ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. డప్పుల సౌండ్, టపాసుల మోతతో పట్టణం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. అధికార పార్టీ తరపున ఎమ్మెల్యే రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా వారు ఓటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఒంటరిగా ప్రచార బాధ్యతలు భుజాన వేసుకుని వన్ మ్యాన్ షో కొనసాగిస్తున్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేశామని, 100 పడకల ఆసుపత్రి, క్రిస్టియన్ భవనం, ధోబీ ఘాట్, షాదీఖానా, అంబేద్కర్ ఆడిటోరియం, ఎన్టీఆర్ కాంస్య విగ్రహం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, 100 అడుగుల జాతీయ జెండా, అశోక చక్రం, ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు,100డబుల్ బెడ్ రూమ్ ఇండ్లువంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేస్తూ, తమ అభ్యర్థులను గెలిపిస్తే మరింత పురోగతి సాధిస్తామని చెబుతూ ఓటర్లను ఓట్లు అడుగుతున్నారు. శనివారం ఎమ్మెల్యే రాగమయి 6, 7వ వార్డులో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుపై ఓట్లేసి తోట సుజలరాణి, నసీమాలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదే విధంగా 14వ వార్డులో మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ , 17 వార్డులో కొత్తూరు తులసి ఉమామహేశ్వరరావులు గెలుపు దిశగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

# మణుగూరులో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

-నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు
-సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి
-జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిశాంత్ రావు శుక్రవారం మణుగూరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పలు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. సాధారణ ప్రసవాలపై సూచనలు తనిఖీల్లో భాగంగా మొదట స్ప్రింగ్ ప్రసూతి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి, అక్కడ గర్భిణీలకు సంబంధించిన నమోదు పత్రాలను (ఎఫ్‌ఫారమ్) తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన, గర్భిణీ స్త్రీలను సాధారణ ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వివరించే సమాచార మరియు అవగాహన సామగ్రిని ఆసుపత్రిలో ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. సేవల్లో నాణ్యత ఉండాలిఅనంతరం సాయి మమతా జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందుతున్న చికిత్సలు, సిబ్బంది అందుబాటు, రోగుల రక్షణ మరియు పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్య శాఖతో కలిసి పనిచేస్తూ, ప్రజలకు నైతిక విలువలతో కూడిన వైద్యం అందించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ తనిఖీల నిబంధనలు అతిక్రమించే ఆసుపత్రులపై చర్యలు ఉంటాయి అన్నారు. ఈ తనిఖీల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిశాంత్ రావు, మోహన్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి గొంది వెంకటేశ్వర్లు, ఆరోగ్య విద్యాధికారి పరంగని తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతస్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలి


-సీతారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సహాయ పడాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, టిజివో అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎస్టివో, టిజివో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలిపారు. శుక్రవారం కృషి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన తుములూరి సత్యనారాయణ సరిత దంపతుల కుమార్తె వైద్య విద్యను అభ్యసిస్తున్న తుములూరి నవ్య ఉషస్వినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూతగా అందిస్తున్న రూ. 20వేల చెక్కును ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్యతో కలిసి కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఊడుగు సుధాకర్‌రావు, వెంకటాచారి, బచ్చ జగ్గయ్య, విద్యార్థిని తల్లి తుములూరి సరిత తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చర్యలేవీ..?

ప్రమాదపుటంచున ప్రైవేటు పాఠశాల
-నిబంధనలకు విరుద్ధంగా స్టెల్లా మారిస్
-ప్రభుత్వ నిబంధనలకు మించి అధిక ఫీజులు
-పట్టించుకోని అధికారులు






**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో గల స్టెల్లా మారిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ప్రైవేట్ స్కూల్ ఏర్పాటులో అనేక లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. నేషనల్ హైవే 30కి పక్కనే ఉన్న ఆ ప్రైవేట్ స్కూల్‌కు విద్యార్థుల రక్షణ పట్ల నిర్లక్ష్యం తేట తెల్లం అవుతుంది. లేనిది ఉన్నట్లు చూసుకోండి మా కనికట్టు అన్న చందంగా ఆ స్కూల్ పరిస్థితి ఉన్నదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అదే విధంగా జాతీయ రహదారిపై కనీసం జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాల్సిన స్కూల్‌ను కనీసం జాతీయ రహదారి పక్కనే ఉన్నదని, విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా, అదే విధంగా రహదారి దాటే సమయంలో జాతీయ రహదారిపై వచ్చే వాహనదారులకు అక్కడ ఓ స్కూల్ ఉందని తెలియడం కోసం స్కూల్ జోన్ ముందు ఉందనే సమాచారంతో పాటు విద్యార్థులు రోడ్డు దాటేసమయంలో ప్రమాదాలకు చోటు లేకుండా జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు కోసం అధికారులకు విన్నవించాల్సి ఉంటుంది కానీ అటువంటిది ఏమి లేకుండానే స్కూల్‌ను నిర్వహించడంతో పాటు, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు ఈ పాఠశాలకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో అధికారులే తేల్చాసి ఉంది. విద్యార్థుల రక్షణలో నియమ నిబంధనలను పాటించకుండా సదరు యాజమాన్యం అధికారులను సైతం తప్పుదోవ పట్టించే పనులను సైతం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పాఠశాల రెన్యూవల్ కోసం, అదే విధంగా తరగతుల పెంపుకై ప్రభుత్వ నియమ నిబంధనలకు పలు అంశాలు విరుద్ధంగా ఉన్న కూడా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు పూర్తిస్థాయిలో వారి అనుమతుల వివరాలను పరిశీలించి, నిజా నిజాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది. ఆ జాతీయ రహదారిపై డీవైడర్‌ను పలు వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాల బారిన పడిన సంఘటనలో ఉన్నాయి. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వెచ్చి చూడాలి.

### జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి : ఎంఈఓ

స్టెల్లా మారిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జాతీయ రహదారి పక్కనే ఉన్నందున విద్యార్థుల రక్షణలో భాగంగా జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయవలసి ఉంటుందని మండల విద్యాశాధికారి యెదు సింహారాజు ప్రజాపక్షం వివరణ కోరగా తెలిపారు. జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని సదరు స్కూల్ యాజమాన్యంకు సైతం తెలపడం జరిగిందన్నారు. ఇటీవల వారు స్కూల్ అప్‌గ్రేడ్, రెవెన్యూవల్ కోసం కార్యాలయానికి వచ్చి పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. వారు సమర్పించిన పత్రాలను పరిశీలించి, జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలపడం జరిగిందన్నారు.

## సమావేశాన్ని బహిష్కరించిన కార్మికులు



**ప్రజాపక్షం/మణుగూరు:** లేబర్ కోడ్ లకు అనుకూలంగా యాజమాన్యం, కార్మిక శాఖ ఓసి టు లో చేపట్టిన మీటింగ్ ను కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మికులతో కలిసి బహిష్కరించారు. 12వ తారీకున చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని, లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాలను యధాతథంగా అమలు చేయాలని కార్మిక నాయకులు సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం,ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రామ్ గోపాల్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు అన్నారు. సమ్మెకు ముందు ఇలాంటి దుందుడుకు చర్యలు మంచివి కావని, యాజమాన్యం కూడా రెచ్చగొట్టే ధోరణి అవలంబించవద్దని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణరావు, సాయి కృష్ణ, ముజఫర్, హుస్సేన్, సతీష్, అబ్రహం, అబ్దుల్ రావూఫ్, దశరథ్, అక్రం ల్గొన్నారు.

## టీఎంఆర్ఐఈఎస్ మైనారిటీ సీవోఈ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాష్ట్ర వ్యాప్తంగా గల తెలంగాణ మైనారిటీ గురుకులాలలోని సీవోఈ సెంటర్ ఆఫ్ ఎక్సలన్సీలను రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 17 సీఓఈ కళాశాలల్లో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉన్నాయని, గత ఏడాది జరిగిన ప్రవేశ పరీక్షల్లో యంబీబీఎస్, బీడీఎస్ 39 సీట్లు, ఐఐటీలలో 38 సీట్లు, ఆఫ్సెట్‌లో 1417 సీట్లు కన్వీనర్ కోటాలో ఉచితంగా పొందడం జరిగిందన్నారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా నిష్ణాతులైన సిబ్బందితో విద్యాబోధన జరుగుతున్న ఈ యొక్క కళాశాలలో ప్రవేశం పొందేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, మైనారిటీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు తమ వివరాలను టీఎంఆర్ఐఈఎస్, తెలంగాణ. ఇన్ వెబ్సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఈనెల 14వ తేదీన ఉమ్మడి జిల్లాలలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కొరకు 9000255330నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆళ్లపల్లి మండలం మైలారంలో నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రజా వ్యతిరేక విబిజి రామ్ జి చట్టాన్ని, విద్యుత్ సవరణ చట్టాన్ని, విత్తన సవరణ చట్టాన్ని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి పూనెం రంగయ్య, నాయకులు అటికం శేఖర్, పూనెం లక్ష్మణ్, గొగ్గెల బొజ్జయ్య, యనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్న, వాగబోయిన రాంబాబు, పూణెం మంగ, సుభద్ర, తోట వీరభద్రం, గొగ్గెల గాదెరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ దొందూదొందే..



**ప్రజాపక్షం/కల్లూరు:** రాష్ట్రంలో 420 హామీలతో రాష్ట్రాన్ని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డి దేనని, కెసిఆర్ పిట్టలదొరతో అప్పులు చేసిన ఘనత ఆయనదేనని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి కల్లూరు లోని ఎన్నికల ప్రచార సభలో శుక్రవారం విమర్శించారు. నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర మంత్రులతో మాట్లాడి నిధులు తెస్తామని త్వరలో కారు ఖతం , చెయ్యి విరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆవాస్ యోజన పథకం కింద అనేక గృహాలకు నిధులు మంజూరు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో బిజెపి వార్డు అభ్యర్థులుగా పోటీలో ఉన్న వారందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీ ప్రజలను కోరారు. దేశంలో అవినీతి లేని పాలనను అందిస్తున్నామని, అందరి ప్రధాని మోడీ అని దేశ రక్షకుడని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నియోజకవర్గ నాయకులు నంబూరి రామలింగేశ్వర రావు, గుమ్మా రామకృష్ణ, రమేష్, పుల్లారావు లతోపాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో సిపిఐ విస్తృత ప్రచారం

**-కంకి కొడవలి గుర్తుకు ఓటేయండి అంటూ విజ్ఞప్తి**





**ప్రజాపక్షం/ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ నేతలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఐ నేతలు బాగం హేమంతరావు, మహ్మద్ మౌలానా, దండి సురేష్ లతో పాటు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆయా వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏదులాపురంలో మున్సిపాలిటీ ఏర్పాటుకు ముందు ఆయా పంచాయతీల్లో సిపిఐ చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలంటే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. గతంలో ఏనాడు తమ ముఖం చూపించని వారు, ఇబ్బందుల్లో ఉంటే కన్నెత్తి చూడని వారు ఎన్నికల సమయంలో వచ్చి పెద్ద పెద్ద హామీలు ఇస్తున్నారని వారు ఓటర్లకు వివరిస్తున్నారు. ఎన్నికలు కాగానే ఈ ప్రాంతంలో కనిపించరని అటువంటి వారి మాటలను నమ్మి మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీల నిర్మాణం తదితర విషయాల్లో ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. సిపిఐ తరుపున బరిలో ఉన్న దండి రంగారావు, చెరుకుపల్లి పవిత్ర, దండి శ్రీజ, మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, సునావత్ పాండురంగా, సత్తి శ్రీలక్ష్మి , గూదె వీరభద్రం, చెరుకుపల్లి రజని, మిడికంటి అరుణశ్రీ, మిడికంటి ధనలక్ష్మి , రెంటాల శ్రీరాములు తదితరులను కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార పర్వంలో సిపిఐ అభ్యర్థులకు విశేష ప్రజాదరణ లభిస్తుంది. ప్రజలు స్వాగతం పలుకుతూ అభ్యర్థులను ఆదరిస్తున్నారు.

**వైరా 15వ వార్డులో సిపిఐ విస్తృత ప్రచారం :**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 15వ వార్డు నుంచి బిఆర్ఎస్, సిపిఎం బలపర్చిన సిపిఐ అభ్యర్థి నల్లమోతు శైలజ గెలుపును కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కంకి కొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసే సిపిఐ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ నాయకులు యర్రాబాబు, బిఆర్ఎస్ నాయకులు బానోత్ చంద్రావతి, గిరిబాబు, దొండపాటి రమేష్, యమాల గోపాలరావు, సిపిఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏజెన్సీ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- అన్ని రంగాల్లో ముందుండేలా పోలీసుల కృషి**
**- సిఎం కప్ ప్రారంభోత్సవంలో కలెక్టర్, ఎస్‌పి**





**ప్రజాపక్షం/చర్ల :** ఏజెన్సీ ప్రాంతాల్లో యువత చదువులతో పాటు క్రీడల్లో ముందుండాలని, ఏజెన్సీ యువతకు ఎల్లప్పుడూ పోలీసుల అండదండలు ఉంటాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. చర్ల మండల పరిధిలోని పూజారిగూడెం శివారులోని ఎస్‌సిఏ నిధుల ఉపకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం కలెక్టర్, ఎస్‌పి ముఖ్యాతిధులుగా పాల్గొన్నారు. అనంతరం పోటీలను ఘనంగా ప్రారంభించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన యువత ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు మంచి అవకాశం అన్నారు. ఇక్కడి నుండి ఎందరో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానిస్తున్నారని, ఈ ప్రాంత యువత క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తేవాలన్నారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ఏజెన్సీ యువత అన్ని రంగాల్లో రానించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంత మారుమూల ప్రాంతాల వారి కోసం పోలీసు శాఖ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విద్య, వైద్యం, మౌళిక సదుపాయల కల్పనకు ఇతరుల సహకారంతో పోలీసుల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం చర్ల మండలంలోని ఒద్దిపేటపూసుగుప్ప గ్రామాల మధ్య నూతనంగా నిర్మింత మవుతున్న చెక్‌డ్యామ్‌ను పరిశీలించారు. అదే విధంగా దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమలో ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి పరందామ రెడ్డి, సిఐ రాజువర్మ, ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవతో పాటు ఇతరు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విబిఎస్‌ఏను రద్దు చేయాలి

**-ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ శిక్షా అభిష్టాన్ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఖమ్మంలోని కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ పిజి కళాశాల ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్బంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ శిక్షా అభిష్టాన్ బిల్లును ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ బిల్లు సమాఖ్య నిర్మాణం, ప్రజాస్వామ్య స్వయం ప్రతిపత్తిని, భారతదేశం ఉన్నత విద్య వ్యవస్థ యొక్క లౌకిక, శాస్త్రీయ స్వభావాలపై ప్రత్యక్ష దాడి చేస్తుందన్నారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి), ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) తో సహా ప్రస్తుతం ఉన్న రెగ్యులేటరి ఆర్కిటెక్చర్‌ను రద్దు చేయాలని విబిఎస్ఏ బిల్లు ప్రతిపాదిస్తుందన్నారు. విశ్వ విద్యాలయాల విద్యా పరమైన స్వయం ప్రతిపత్తిని విచ్చిన్నం చేస్తుందన్నారు. శ్రామిక వర్గ, అట్టడు వర్గాల పేదలకు విద్యను అందుబాటులో లేకుండా చేస్తుందన్నారు. విద్యను ప్రైవేటు వస్తువుగా మార్చే ఈ బిల్లును బిజెపి ప్రవేశపెట్టిందన్నారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని లేని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, జిల్లా నాయకులు చిన్నంశెట్టి ఆకాష్, గోపి, పవన్, వర్షిణి, అంజలి, నూతన, కవిత, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా నా పుట్టినిల్లు..గులాబీ జెండా నా మెట్టినిల్లు..!

**-అవినీతి లేని పాలనను అందించడమే ధ్యేయం**
**-మచ్చలేని నాయకులు నా భర్త కట్టా కృష్ణార్జున్‌రావు**
**-బిఆర్ఎస్ కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో అవినీతి లేని పాలనను అందించడమే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నాము, మున్సిపాలిటీకి వచ్చే ప్రతి రూపాయిను ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తాం, మున్సిపాలిటీ ప్రజలు ఒక్కసారి ఆలోచించి కూటమి సభ్యులను గెలిపించి మున్సిపాల్ చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం ఇవ్వాలని సిపిఎం, సిపిఐ బలపరిచిన బిఆర్ఎస్ వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీలో మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌తో కలిసి ప్రచారంలో భాగంగా కట్టా స్వరూపరాణి మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నా భర్త కట్టా కృష్ణార్జున్‌రావు మచ్చలేని నాయకుడని అన్నారు. నా భర్త రాజకీయ ఎదుగుదలలో నాకు నా కుటుంబ సభ్యులు అందించిన అండదండలు ఎప్పటికి మరిచిపోలేనని ఆమె అన్నారు. ఎర్రజెండా నా పుట్టినిల్లు అయితే గులాబి జెండా నా మెట్టినిల్లు అని ముక్తకంఠంతో తెలిపారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వచ్చిన ప్రతి రూపాయిని మున్సిపాలిటీకి ఖర్చు చేసి ప్రతీది వివరాలతో ప్రజల ముందు ఉంచుతానని, ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి పాలన పరిపాలన విధానం చూపించి అవినీతి లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్రాడ. ప్రమాణ పూర్తిగా ప్రయాణం చేసి మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మీ అందరికి సభాముఖంగా తెలుపుతున్నానని ముక్తకంఠంతో కట్టా స్వరూపరాణి అన్నారు. స్వరూపరాణి మాటలు ఇప్పుడు వైరా మున్సిపాలిటీ ప్రజలను ఓ ఆలోచన విధానం వైపు తిప్పిందని చర్చ జోరుగా కూడా కొనసాగింది. ఒక్కటే కుటుంబం మనం అందరం కలిసి ఒకే తాటిపై ముందుకు వెళదాం మున్సిపాల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, 15 వార్డుల్లో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థిని గెలిపించండి, అభివృద్ధి ఏమిటో మీకు చేసి చూపడతాం అని అన్నారు.

# వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తా..

**ఫణితి సైదులు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఫణితి సైదులు వార్డు అభివృద్ధి సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని అంటున్నారు. ఈ నెల11న వైరా మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఫణితి సైదులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వార్డు ప్రజలతో ఉన్న సంబంధం అందరూ నన్ను వార ఇకుటుంబ సభ్యుల్లా భావిస్తున్నారని, ఏ చిన్న సమస్య వచ్చినా వారికి అండగా ఉంటా అన్నారు. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతానని తెలిపారు. ఇందిరమ్మ పాలనల్లో సంక్షేమం అభివృద్ధి అనేది ప్రతి ఇంటికి చేరుతుందని, ఇళ్లు లేని ప్రతి పేదవాడికి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వార్డు ప్రజలు మా కుటుంబానికి అందించిన సహాయ సహకారాలు ఎప్పటికి మరిచిపోలేని , మరిచిపోను, నిరంతరం మీరిచ్చిన సపోర్ట్‌తో వార్డు అభివృద్ధితో పాటు మీలో ఒకడిగా కుటుంబ సభ్యుడిగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఫణితి సైదులు తెలిపారు.

# పిల్లల భవిష్యత్తుకు మద్యం ముప్పు..!

**-పట్టణాన్ని మింగేస్తున్న బెల్ట్ షాపుల బీభత్సం**
**-పాఠశాలలు, ఆటో స్టాండ్, నివాస ప్రాంతాల్లో బెల్ట్ నిర్వహణ ఎలా అంటూ ప్రశ్నిస్తున్న ప్రజానీకం**
**-ఎక్సైజ్ శాఖ మౌనం వీడాలంటున్న ప్రజాసంఘాలు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలో మెల్ల, మెల్లగా ఒక్కో బెల్ట్ షాప్ వెలుస్తూ వందల సంఖ్యలో ప్రమాదకరంగా విస్తరిస్తున్న బెల్ట్ షాపులు ఇప్పుడు సామాజిక సమస్యగా మారాయి. నివాస ప్రాంతాల మధ్య, పాఠశాలలకు అతి సమీపంలో, విద్యార్థులతో రద్దీగా,ఆటో స్టాండ్‌లు, మహిళలు ఎక్కువగా తిరిగే వీధుల్లో అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. కల్పతరువు రోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, సిద్ధారం రోడ్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఈ అక్రమ వ్యాపారం బహిరంగ రహస్యంగా మారింది. ఇంకా ప్రధాన కూడలికి దగ్గరలో మరో బెల్ట్ షాప్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటం ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పాఠశాలల మధ్య మద్యంపాఠశాలల దగ్గర్లో మద్యం అక్రమ విక్రయాలతో విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పిల్లలు చదువుకునే మార్గాల్లోనే మద్యం అమ్మకాలు జరగడం అత్యంత దురదృష్టకరం. విద్యార్థులు రోజూ ఈ దృశ్యాలను చూడటం వల్ల చెడు అలవాట్లకు దగ్గరయ్యే ప్రమాదం పెరుగుతోంది. చిన్న వయసులోనే మద్యం పట్ల ఆసక్తి పెరిగితే అది వారి జీవితాన్ని అంధకారంలోకి నెట్టే పరిస్థితి నెలకొంటుందని పాఠశాలల నిర్వాహకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మహిళల భద్రతపై ప్రశ్నార్థకం..**

బెల్ట్ షాపుల చుట్టూ మద్యం సేవించిన వారి హడావిడి, గొడవలు, అసభ్య ప్రవర్తన మహిళలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాయని, సాయంత్రం వేళల్లో పనులు ముగించుకుని ఆటోల కోసం వేచి ఉండే మహిళలు సిద్దారం రోడ్డులో నిలబడతారని, బెల్ట్ ఏర్పాటుతో వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ఆ ప్రాంతాల మీదుగా వెళ్లాలంటేనే భయం వేసే పరిస్థితి వస్తుందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రజా రవాణా ప్రాంతాల్లో అక్రమ వ్యాపారం చెయ్యటం ఏమిటని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఆటో స్టాండ్‌లు, ప్రధాన కూడళ్ల దగ్గర మద్యం అమ్మకాలు జరగడం వల్ల ప్రయాణికుల భద్రత కూడా ప్రశ్నార్థకమవుతోందని. మద్యం మత్తులో ఉన్నవారు రోడ్డుపై గొడవలకు దిగడం, ప్రమాదాలకు కారణమవుతుందని ఆటో స్టాండ్ నిర్వాహకులు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ మౌనం ఇంత బహిరంగంగా అక్రమ విక్రయాలు సాగుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు దాడులు జరగాల్సిన చోట నిశ్శబ్దం నెలకొనడం అనుమానాలకు తావిస్తోంది. సత్తుపల్లి పట్టణంలో వందల సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని, బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి నెలవారి మామూలు అందుతుండటంతోనే ఎక్సైజ్ శాఖ అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టణంలో విచ్చలవిడిగా వెలుతున్న బెల్ట్ షాపులను అరికట్టాలని, లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న చెరుకూరి

**- ఇంటింటి ప్రచారంతో ముందుకు సాగుతూ..**
**- కంకి కొడవలి గుర్తుపై ఓట్లేసి గెలిపించాలి**





**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్ పరిధి 38వ, డివిజన్‌లో సిపిఐ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి చెరుకూరి శేఖర్‌బాబు తన ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతూ ముందుకు సాగుతున్నారు. డివిజన్ పరిధి గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం, టీచర్స్ కాలనీలో అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఓటర్లను కలిశారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నికలు లేని పాల్వంచ సమగ్రాభివృద్ధికి ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుదే అన్నారు. ఆఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పాల్వంచ పట్టణం మరింత అభివృద్ధి జరగాలంటే ఎన్నికలు తీసుకొచ్చిన ఎంఎల్‌ఏకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. ఒక్కసారి సిపిఐ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. నీతివంతమైన పాలన అందించి ప్రజల రుణం తీర్చుకొంటామని తెలిపారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అవాంతరాలు లేని మంచినీటి సరఫరా, విద్యుత్, వీధిలైట్లు ఏర్పాట, డ్రైనేజి, అంతర్గ రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందజేస్తామని అన్నారు. అందుకు మధ్యవర్తిత్వం లేని పాలన సాగించి ప్రజల మెప్పుపొందుతామన్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. సిపిఐ, తెలుగుదేశం నాయకులు అడుసుమిల్లి సాయిబాబ, శనగారపు శ్రీనివాసరావు, వనమా రామక్రిష్ణ, వెంకటరామయ్య, పండురంగాచార్యులు, నామా సతీష్, మేకా రాంబాబు, రామాచారి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హోరెత్తిస్తున్న ప్రచారం

**- 47వ, డివిజన్‌లో దూసుకుపోతున్న జివిఆర్**





**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్‌లో సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. 47వ, డివిజన్‌లో అందరివాడు, జి. వెంకటేశ్వర్లు తమ ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. వందలాది మంది అభిమానులు, కార్యకర్తలతో ఎర్రజెండాలతో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రతీ ఓటరును పేరు పేరునా ఆప్యాయంగా పిలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రజల్లో సానుకూల స్పందన వస్తోంది. కమ్యూనిస్టు గెలుపు గెలుపు ఖాయమైనదని, ఎంత మెజారిటీ సాధిస్తారనే చర్చ సాగుతోంది. శుక్రవారం ప్రచారంలో భాగంగా పాత పాల్వంచ మేయిన్ రోడ్, బిసిఎం రోడ్‌లో చిరు వ్యాపారులను కలిశారు. పాన్ షాపులో కిల్లీలు కడుతూ ..కిరాణ షాపులో సరుకులు విక్రయిస్తూ , ఇస్త్రీ షాపులో ఇస్త్రీ చేస్తూ కంకి కొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గత మూడు దశాబ్దాలుగా ఎన్నికల మోహం ఎరుగని పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుదేనని చెప్పారు. పాల్వంచకు మెరుగైన అభివృద్ధి కావాలంటే, పాత పాల్వంచ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు మద్దతు తెలుపుతూ కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. డివిజన్‌లో నెలకొన్న అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీల సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. పేదలకు విద్యా, వైద్యాన్ని అందించటానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. అవాంతరాలు లేని తాగునీటి సరఫరా, వీధి లైట్లు, మరియు ఇతర సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం పాటుపడతానని స్పష్టం చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అవినీతికి ఆస్కారం లేకుండా ప్రాధాన్యతాక్రమంలో అందించటానికి పాటుపడతానని చెప్పారు. ఎంఎల్‌ఏ సహాయ సహకారాలతో డివిజన్‌ను ఆదర్శంగా తీర్చి దిద్దుతానని భరోసా కల్పించారు. కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో, జిల్లా నాయకులు వైఎస్ గిరి, శాఖ కార్యదర్శి బర్ల వెంకటరత్నం, మేడిద రూపాస్, కూరపాటి పెదరాజు. పుట్టి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

**- 07,08 తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్**




**ప్రజాపక్షం/కొత్తగూడెం :** జిల్లాలోని మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నామని, 07,08 తేదీల్లో ఫెలిసిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ, కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయాల్లో ఈ సదుపాయం ఉందన్నారు. ఎన్నికల సిబ్బంది ప్రజాస్వామ్య యువతంగా ఉందే ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలన్నారు.

# మేము ఎలా పంటలు సాగు చేయాలి

**మిర్చి పంటలను పరిశీలించిన పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దుమ్ము, దూళి...పొగ తో పంటలతో పాటు అనారోగ్యం పాలవుతున్నామని, ఏందీ సారూ... మా గోడు పట్టించుకోరా..మేము పంటలు వదులుకోవాలా... ప్రాణాలను వదిలేయాలా.. మీరు చెప్పండి...అంటూ బాధిత రైతులు, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వద్ద వాపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని అప్పలనరసింహాపురం వద్ద ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన తమ పంటలతో పాటు ప్రాణాలకు నష్టం జరుగుతుందని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బీ. రవీందర్, ఏఈ అజయ్ లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిర్చి తోటలన్న కలియతిరిగి పంట నష్టం మా పరిశీషించారు. రైతులు, కూలీలు వద్ద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ గోడును వినిపించారు. దుమ్ము, దూళితో పంటలను నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పొగ వలన అనారోగ్యం బారిన పడుతున్నామని పేర్కొన్నారు. క్యాన్సర్, చర్మ వ్యాధులు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. మసి వలన మిర్చి వేరటానికి కూలీలు కూడ రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కొత్తగా నిర్మిస్తున్న మరో ఫ్యాక్టరీ నిర్మాణం ను,నిలిపివేయాలనిడిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి వివరాలు సేకరించిన ఈ.ఈ. రవీందర్ మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలు, రైతుల అభిప్రాయాలను పూర్తి స్థాయి నివేదిక ను రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు కి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులుయలగాల మేరయ్య, రాంబాబు, జిడుగు శ్రీనివాసరావు, రమేష్, జిడుగు లక్ష్మినారాయణ, వెంకటనారాయణ, అంజిబాబు, , భూషయ్య, గోవిందయ్య, రామారావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో కందాళ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏదులాపురంలో మాజీ ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో సిపిఎం బలపర్చిన బిఆర్‌ఎస్ అభ్యర్థి బెందు జ్యోతిని గెలిపించాలని కోరుతూ కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. కారు గుర్తుపై ఓటేసి జ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను ఓట్ల కోసం వస్తే నిలదీయాలన్నారు.

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం చేసింది..

**-కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి**
**-మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు**






**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీలో 5,6,12 వార్డుల్లో మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ జాతీయ సభ్యులు బాగం హేమంత రావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్ర బాబు, సిపిఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఎం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు, మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి, బానోతు మంజుల మదన్‌లాల్, లకావత్ గిరిబాబుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో రాష్ట్ర ప్రజలను ఆశపెట్టి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిందని అన్నారు. ప్రజలు ఆశపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. ప్రజలు ఆశపడడం తప్పుకాదు, కాంగ్రెస్ పార్టీ మోసం చేయడం తప్పు అని తెలిపారు. బిఆర్ఎస్ సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థుల కారు గుర్తు సుత్తి కొడవలి గుర్తుతో పాటు 15వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి కంకికొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సిపిఎం , సిపిఐ కూటమి పొత్తు మరోఅ భివృద్ధిక నాంది కావాలన్నారు. కూటమి సభ్యులను గెలిపించాలని ఆయన కోరారు. కూటమి సభ్యులు ప్రచారం చూస్తుంటే చైర్ పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి విజయం సాధించడం బాధ్యతను చేపట్టడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్, సిపిఐ మండల అధ్యక్షులు యామాల గోపాలరావు, మిట్టపల్లి కిరణ్, మాజీ ఎంపిపి బొంతు సత, వనమా చిన్ని, సుంకర సుధాకర్, భూమాత కృష్ణమూర్తి, మాదినేని దుర్గాప్రసాద్, కొల్లా రాంబాబు, నూకల ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, ఏదునూరు శ్రీనివాసరావు, మాదినేని లక్ష్మ ణ్, వజినేపల్లి చక్రవర్తి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, రంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని ప్రధాన కూడళ్లలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తున్నారన్నారు. గతంలో వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత క్రింద 587 ఇండ్లను మంజూరు చేశామని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రెండవ విడత విడుదల చేస్తామన్నారు. గత పదేళ్ల కాలంలో పేదలకు కనీస రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేకపోయారని ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంది..

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులతో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోర్ శ్రీకాంత్, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బత్తుల గీత, 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వుంద్రు వరలక్ష్మి , 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి , 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచబంటి బలరామయ్య విజయాన్ని కాంక్షిస్తూ వార్డుల్లో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి ఫామ్‌హౌస్‌కి పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించారని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భారం ఎక్కువైనా కాని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తుందని వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని ఎవరు ఆపరేలరని ప్రజలకోసం పనిచేస ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఎల్లవేళలా ఉంటాయని, ప్రతిపక్ష పార్టీలప్రచారాల్లో స్పందనే కరువైందని అన్నారు. రూ.200కోట్ల ఖర్చుతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వైరా రింగు రోడ్డు సెంటర్‌లో రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారుల పొట్టలు కొట్టి షాపులను కూల్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని, షాపులు కూలగొట్టి వైరా రింగు రోడ్డు సెంటర్‌ను అధ్వానంగా మార్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఏ ముఖం పెట్టుకొని మున్సిపాల్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, పట్టణ అధ్యక్షుడు సీతారాములు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, పమ్మి అశోక్, డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు, పల్లపు కొండలు, బత్తుల శ్రీను, వీరంశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇవ్వండి..అభివృద్ధిచేసి చూపిస్తా..

**20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వుంద్రు వరలక్ష్మి**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటి 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న వుంద్రు శ్యామ్‌బాబు సతీమణి వరలక్ష్మి వారుడ ప్రజలను ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి గెలిపించండి వార్డు అభివృద్ధిని తీర్చిదిద్దుతాను, ఇందిరమ్మ పాలనల్లో సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు సేవా కార్యక్రమాల్లో ఎంతోమంది ప్రజలకు విద్యార్థులకు, వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు అండగా నిలిచామని మీరు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అభివృద్ధిని చూసిచేతి గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి, ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే నేను ప్రజా సేవలను పరిష్కరించడంలో మీ ముందు ఉంటారు, మీ బిడ్డలా మీలో ఒకరిలా మీ సమస్యల్లో పాల్పంచుకుంటాను. పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాను, ముఖ్యంగా వార్డులో త్రాగునీరు, మౌళిక వసుతుల గృహ నిర్మాణాల కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో సేవా కార్యక్రమాల్లో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో మేము సేవలందించాం, మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ వరలక్ష్మి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని అన్నారు.

# కూటమికి అవకాశం ఇవ్వండి

**12వ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత**





**ప్రజాపక్షం/వైరా:** అభివృద్ధికి ఓటు వేయండి అవగాహన కలిగిన నాయకులను ఎన్నుకోండి అని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత అన్నారు. శుక్రవారం వైరాలో జరిగిన మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఐ నాయకులు బాగం హేమంత రావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదినేని సునీత మాట్లాడుతూ అపోహలకు బెదిరింపులకు లొంగకండి, ధైర్యంగా మీకు ఎవరైతే మీ వెంట సమస్య తెలుసుకొని వచ్చి పనిచేస్తారు వారిని ఎంచుకోండి. మీకు కష్టం వస్తే మీ కష్టాలు గుర్తించి మీతో వచ్చే నాయకుడిని గుర్తించండి, ఐదు రోజులు ఓటు కోసం వచ్చి ఓటు అడిగే వారిని కాకుండా ఐదు సంవత్సరాలు మీదో ఉండేవారిని సమస్య ఎక్కడ ఉందో అక్కడ తెలుసుకొని వచ్చి పరిష్కరించే నాయకుడిని ఎన్నుకోండి. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెద్ద ఎత్తున మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేశారని ఆమె అన్నారు. బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థి అయిన కట్టా స్వరూపరాణిని చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు. అదేవిధంగా 12వ వార్డులోని వార్డు ప్రజల్లు ఒక్కసారి ఆలోచించండి, కారు గుర్తుకు ఓటు వేయండి, అభివృద్ధికి నాంది పలకండి అన్నారు.

# సమస్యలపై అవగాహన కలిగిన విద్యావంతుడికే పట్టం

**- 45వ, డివిజన్‌లో ప్రచారంలో ముందున్న గౌతమి క్రిష్ణ**



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారనికి పాటుపడతానని పాల్వంచ 45వ, డివిజన్‌లో పోటీ చేస్తున్న సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థి మొగులూరి శివరామక్రిష్ణ (గౌతమి క్రిష్ణ) అన్నారు. 45వ, డివిజన్ పరిధి గోవర్ధనగిరి కాలని, కొమ్ముగూడెం, గొల్లగూడెం తదితర ప్రాంతాలలో నాయకులు, కార్యక ర్తలతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఈ సంధర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నారు. తమదైన శైలిలో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతీ ఓటరును కలిసి కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు సమస్యలపై అవగాహన కలిగిన ఉన్న విద్యా వంతుడైన క్రిష్ణకే పట్టం కడతామంటున్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో డివిజన్‌ను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెడతానని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీలు, రహదారులు నిర్మాణం, అవాంతరాలు లేని విద్యుత్, మంచినీటి సరఫరాకు పాటుప డతానని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు అందించటంలో నీతివంతమైన కార్యాచరణతో ముందుకెళతామన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెడతానని హామీ ఇచ్చారు. రేషన్ కార్డులు, పేదలకు పించన్‌లు మంజూరికి కృషి చేస్తామన్నారు. కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వయ్య, ఉపేంద్రాచారి, ఈశ్వరయ్య, లింగయ్య, శ్రీను, మచ్చా శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండలంలోని మల్లెలమడుగు నెల్లిపాక భద్రాచలం ప్రధాన రహదారిపై గురువారం రాత్రి ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనదారుడు భద్రాచలం నుండి మణుగూరు వస్తుంగా మల్లెలమడుగు మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి ఎదురుగా ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో తీవ్ర గాలయ్యాయి. సంఘటన సమయంలో అటువైపుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చి తీవ్ర గాయాలైన వ్యక్తిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ద్విచక్ర వాహనదారుడైన వ్యక్తి మణుగూరు ప్రాంతానికి చెందిన తోకల శంకర్ అని స్థానికులు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.